# వర్కింగ్ జర్నలిస్ట్


## సమాచార స్రవంతి


సంపుటి: 13

సంచిక: 11

నవంబరు 2024

వెల: 5/- రూ.




జనవరిలో కొత్త అక్రిడిటేషన్లు: మంత్రి పార్ధసారధి




సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం సమర్పించిన ఫెడరేషన్ ప్రతినిధివర్గం



**నంద్యాల జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల ఫీజులలో 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోకన్వీనర్ కాకర్ల శివ నంద్యాల నియోజకవర్గ కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి జాషువా, పలువురు జర్నలిస్టులు.**

## విశాఖ జిల్లా సైనికబోర్డు సభ్యులుగా ప్రసాద్



గాజువాక నియోజకవర్గ ఫెడరేషన్ అధ్యక్షులులు పితాని సూర్యప్రసాద్ విశాఖపట్నం జిల్లా సైనిక బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శీనుబాబు, విశాఖపట్నం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.నారాయణ్, జి.శ్రీనివాస్‌లు అభినందనలు తెలియజేవారు. ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్,ఏపీ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా శాఖల నాయకులు అభినందనలు తెలియజేశారు.

## పిసిఐ మేనేజింగ్ కమిటీలో తెలుగుబిడ్డ



ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఎన్నికల్లో మేనేజింగ్ కమిటీ మెంబర్ గా తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ పబ్బ సురేశ్ గెలుపొందారు. ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఎన్నికలు జరిగాయి. మొత్తం 1357 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 85 శాతం ఓట్లతో గౌతమ్ లహిరి ప్యానెల్ విజయం సాధించింది. పబ్బ సురేశ్ 773 ఓట్లతో మేనేజింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్నికయ్యారు. కాగా ఫలితాల అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ పీసీఐ మేనేజింగ్ కమిటీ మెంబర్‌గా గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. తాను దేశ వ్యాప్తంగా జర్నలిస్ట్‌ల హక్కుల కోసం పార్లమెంట్ వేదికగా పోరాడతామని చెప్పారు. జర్నలిస్టులపై ఎలాంటి దాడులు, సంఘటనలు జరిగినా ఖండించడంతో పాటు వారికి న్యాయం చేకూర్చడంలో ముందుందన్నారు. ఇకపై జర్నలిస్టుల వాయిస్ వినిపించేందుకు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు. ఈ దిశలో తన గెలుపుకోసం సహకరించిన, ఓట్లతో మద్దతు తెలిపిన పీసీఐ మెంబర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ ఎన్నికల్లో గౌతమ్ లహిరి ప్యానెల్ ఒకటే పోటీ చేయగా పలువురు స్వతంత్రులుగా బరిలోకి దిగారు. అయితే ప్యానెల్ కు వారు ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయారు

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 13 నవంబరు 2024 సంచిక: 11**


## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| కోర్టు తీర్పులను విమర్శించే హక్కు మీడియాకుంది ............ | 4 |
| జనవరిలో కొత్త అక్రిడిటేన్లు ఇస్తాం ............ | 5 |
| సమస్యల పరిష్కారానికి స్పందన ............................... | 6 |
| జర్నలిస్టుల భద్రత , భావప్రకటనా స్వేచ్ఛకు ప్రాధాన్యం ....................... | 10 |
| పత్రికాస్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి గీటురాయి ............ | 11 |
| ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ......................... | 14 |
| జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి ...................... | 18 |
| అలసిపోక బెదిరిపోక రాసి రంపాన ................................ | 20 |
| ఫీజు రాయితీపై కలెక్టర్ సానుకూల స్పందన ---------------- | 21 |
| నకిలీల ఆట కట్టించండి .................... | 22 |
| ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో దీపావళి ....... | 23 |
| 1898 అవర్ లాస్ట్‌మెన్ ఇన్ ఫిలిప్పైన్స్ ...... | 24 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య** **ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

డిజైనర్:



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi
Sapphire, Golconda 'X' Roads,
Musheerabad, Hyderabad-500 020, A.P.

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross
Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# కొత్త ప్రభుత్వంపై సరికొత్త ఆశలు!

కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో కొలువు తీరిన తరువాత జర్నలిస్టుల్లో సరికొత్త ఆశలు మొదలయ్యాయి. ఎన్నో యేళ్ళుగా ఎదురుచూస్తున్న తమ కోర్కెలు ఈరేడుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో దాదాపు 22వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ సదుపాయం పొందారు. తరువాత వచ్చిన ప్రభుత్వం వాటిపై కోత పెట్టడంతో ఆ సంఖ్య 13వేల లోపు కుంచించుకుపోయింది. అక్రిడిటేషన్‌తోనే జర్నలిస్టులకు ఇచ్చే ఆరోగ్యబీమా, ఇంటిస్థలం, సమగ్రబీమా సదుపాయం ముడిపడి ఉండడంతో వాటికోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. తెలుగుదేశం అధికారం నుంచి దిగిపోయే సమయంలో జర్నలిస్టుల ఇంటిస్థలాల వ్యవహారం చాలా చురుకుగా నడిచింది. రాష్ట్రంలో టిట్కో పేరుతో దాదాపు రెండువేల మందికి కేటాయిస్తూ ఉత్తర్వులు పంపారు. అమరావతిలో పనిచేసే జర్నలిస్టులకు హాపీ నెస్ట్‌లో రాయితీపై ఇళ్ల కేటాయింపు, రాష్ట్రంలోని జర్నలిస్టులకు రాయితీపై ఇంటి సదుపాయ కల్పనకు ఏర్పాటు జరిగింది. ఆ మేరకు సమాచార శాఖకు తొలి విడతగా వందకోట్ల రూపాయలు కేటాయించారు. నాడు కొత్తగా కొలువుతీరిన ప్రభుత రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇంటిస్థలం కేటాయిస్తామని అప్పటివరకు అమలుకు సిద్ధం చేసిన వ్యవహారాన్ని మూలనపెట్టింది. నాలుగేళ్లు విజ్ఞప్తుల అనంతరం జర్నలిస్టుకు మూడు సెంట్ల స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వ జీవో విడుదల చేసింది. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పెట్టుకునే అవకాశం కల్పించింది. ఆ ప్రభుత్వం ఓటమి పాలుకావడంతో తిరిగి జర్నలిస్టుల కథ మొదటికొచ్చింది. అయితే పగ్గాలు చేపట్టిన కొత్త ప్రభుత్వం ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇంటిస్థలంతో పాటు ఇల్లు కట్టించి ఇస్తామని చేసిన వాగ్దానం దృష్ట్యా జర్నలిస్టుల ఆశలు చల్లారలేదు. దానికితోడు సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొలుసు పార్థసారథి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంలో జర్నలిస్టులకు ఇల్లు కట్టించి ఇస్తామని విస్పష్టమైన ప్రకటన చేశారు. దాంతో జర్నలిస్టులు తమ కష్టాలు కడతేరి ఇంటివాళ్లమవుతామనే ఆశతో ఎదురుచూస్తున్నారు. అయితే పాత ప్రభుత్వం జారీ చేసిన జీవో, తీసుకున్న దరఖాస్తులు పరిగణనలోకి తీసుకుంటారా? లేక కొత్తగా మరో విధానాన్ని అనుసరిస్తారే అనే విషయంపై జర్నలిస్టుల్లో నెలకొన్న అనుమానాలను ప్రభుత్వం తీర్చాల్సి ఉంది. ఇంటివాళ్లయేందుకు సమయం పట్టినా ఏ పద్ధతి అనుసరిస్తారు, ఎప్పటికి స్థలాలు కేటాయించేందుకు అవకాశం ఉంది, ఇల్లు కట్టించి ఇస్తామని అందుకు అనుసరించే విధివిధానాలేమిటి? వాటిని భరించగలిగే ఆర్థిక పరిస్థితి జర్నలిస్టులకు ఉందా? లేక ఏదైనా వెసులుబాటు కల్పిస్తారా తదితర అంశాలు ఎప్పుడు తేలతాయా అని రాష్ట్రంలోని జర్నలిస్టులంతా ఎదురుచూస్తున్నారు.


# కోర్టు తీర్పులను విమర్శించే హక్కు మీడియాకుంది: సుప్రీంకోర్టు




కోర్టులు ఇచ్చే తీర్పులను నిష్పక్షపాతంగా విమర్శించే హక్కు మీడియాకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కైన భావప్రకటనా స్వేచ్ఛలో ఇది భాగమేననితెలిపింది. తీర్పులను సహేతుకంగా విమర్శించటంనేరం కాదని, అదొక హక్కని పేర్కొంది. న్యాయమూర్తులతో సహా ఎవరూ లోపరహితులు కాదని... సద్విమర్శలను ప్రోత్సహించాలని తెలిపింది. కేంద్రమానవవనరుల మంత్రి కపిల్ సిబాల్, ప్రముఖ ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా, ఆ పత్రికా విలేకరిలపై దాఖలైన కోర్టు ఉల్లంఘన కేసుపై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది. 1995లో న్యాయవాదిగా ఉన్న సిబాల్ న్యాయవ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిపై టైమ్స్ఆఫ్ఇండియాలో ఒకవ్యాసం రాశారు. దానిపై కోర్టు ఉల్లంఘన కేసు నమోదైంది.

# సుప్రీంకోర్టు రిపోర్టర్‌కు లా డిగ్రీ అక్కర్లేదు

సుప్రీంకోర్టులో వార్తలు కవర్ చేసే విలేకరి విధిగా న్యాయవిద్యను అభ్యసించాలనే నిబంధన ఉంది. ఆ నిబంధనను సడలిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. సుప్రీంకోర్టులో అక్రిడిటేషన్‌కు దరఖాస్తు చేసుకొనే రిపోర్టర్లు తప్పనిసరిగా న్యాయవిద్యను అభ్యసించి ఉండాలనే నిబంధన ఉంది. ఈ నిబంధనను ప్రధాన న్యాయమూర్తి వై.వి. చంద్రచూడ్ ఎత్తివేశారు. **'సుప్రీంకోర్టు వార్తలను కవర్ చేసే రిపోర్టర్లకు లా డిగ్రీ ఉండాలనే నిబంధన ఎందుకు పెట్టారో తెలియదు. దాన్ని ఎత్తివేస్తూ ఫైల్ పై సంతకం చేశాను. ఇక మరింత మంది సుప్రీంకోర్టు రిపోర్టర్ గా అక్రిడేషన్ పొందొచ్చు'** అని వై.వి. చంద్రచూడ్ మీడియాకు వెల్లడించారు.



**Charles Darwin published 'On the Origin of Species' in 1859. Changed view of evolution, founded evolutionary biology.**

Charles Darwin is English naturalist. Most famous for his theory of evolution by natural selection. Wrote 'On the Origin of Species'. It sparked debates about human origins and religious beliefs. Changed scientific understanding of how living things develop over time. He studied medicine at Edinburgh University. In 1831 he joined a 5 year voyage on HMS Beagle as the ship's naturalist. During this trip he observed many plants, animals, collected specimens, made notes. Returned to England. Began developing ideas about evolution. Worked for 20 years to gather evidence to support his theory. Studied and wrote about various scientific topics till death. Married his cousin Emma Wedgwood in 1839. Had ten children. Born on 12.2.1809 in Shrewsbury, Shropshire, United Kingdom. Died at 73 on 19.4.1882 due to heart failure.

# జనవరిలో కొత్త అక్రిడిటేషన్లు ఇస్తాం

**రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి వెల్లడి**



జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, తెలుగుదేశం ప్రభుత్వ హాయంలోనే జర్నలిస్టులకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలుచేశామని సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు జనవరిలో కొత్త అక్రిడిటేషన్లు ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చి తీరుతామని రాష్ట్ర పౌర సమాచార శాఖ మంత్రి పార్థసారథి వెల్లడించారు. మంత్రి పార్థసారథి నవంబర్ 5న బాపట్లలో మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని, గత ప్రభుత్వం అక్రిడిటేషన్లు జారీ కోసం ఇచ్చిన జీవోను మార్పు చేస్తామని చెప్పారు. అందుకోసం కొత్త నిబంధనలకు సంభందించి నివేదిక తయారు చేస్తున్నామని, అందరితో మాట్లాడి త్వరలో ఫైనల్ చేస్తామని చెప్పారు. అర్హులందరికీ అక్రిడిటేషన్లు ఇచ్చే విధంగా ముందుకు వెళ్తామన్నారు. జర్నలిస్టుల కోసం పని చేసే సంఘాలకు కూడా అక్రిడిటేషన్లు కమిటీల్లో ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరైన అనంతరం వారి ఇళ్లస్థలాల వ్యవహారంపై దృష్టి సారిస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్నారని చెప్పారు. వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అందుకు అవసరమైన నియమనిబంధనలు ఎలా ఉంటే జర్నలిస్టులకు ఉపయోగకరంగా ఉంటుందో పరిశీలస్తున్నామన్నారు. అక్రిడిటేషన్ కమిటీలతో పాటు జర్నలిస్టుల కోసం ఏర్పాటుచేసే అన్ని కమిటీలలో సంఘాల ప్రాతినిధ్యం ఉండేట్టు చూస్తామని ఆయన స్పష్టం చేశారు. వృత్తి విలువలను కాపాడేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించి వైసీపీ ప్రభుత్వం ఆపివేసిన జర్నలిస్టుల ప్రమాద భీమా పథకాన్ని కూడా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి నిధులు ఇబ్బంది అయితే సొంతంగా నిధులు సమకూర్చి అయిన ప్రమాద భీమా పథకాన్ని పునరుద్ధరించి తీరుతామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను అడిగి తెలుసుకొని వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీలయినంత త్వరలో జర్నలిస్టు సంఘాలతో ఒక సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నట్టు ఆయన చెప్పారు. అన్ని సంఘాల నాయకులను ఆహ్వానించి జర్నలిస్టుల సమస్యలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి

# సమాచార శాఖ డైరెక్టర్ సానుకూల స్పందన



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ సమాచార శాఖ డైరెక్టర్‌ను సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసింది. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) ప్రతినిధివర్గం సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించింది. ఆయన సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే జర్నలిస్టులకు అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల గురించి వాటి కొనసాగింపు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళినట్టు ఆయన తెలియజేశారు. జనవరిలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు ఎలాంటి జాప్యం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు పెన్షన్ ఇచ్చే విషయంలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎలా అమలవుతున్నది అడిగి తెలుసుకున్నారు. డైరెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసిన ఫెడరేషన్ ప్రతినిధివర్గంలో ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కలిమిశ్రీ, నగర నాయకులు కుర్రా సురేష్ బాబు తదితరులున్నారు. ఫెడరేషన్ జర్నలిస్టుల సమస్యలను వివరిస్తూ ఆయనకు అందజేసిన వినతిపత్రం కాపీని ఇక్కడ మీ సమాచార నిమిత్తం అందజేస్తున్నాం.

---

**శ్రీ హిమాన్షు శుక్లా** ఐ.ఎ.ఎస్., ది: 18-11-2024

డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అమరావతి.

విషయం:- **ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గురించి**

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం మీరు సమాచార శాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మీకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అభినందనలు తెలియజేస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకుని కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**1. జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపు:**

ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు సమస్య చాలాయేళ్లుగా అపరిష్కృతంగా ఉంది. ఎన్నికల

సమయంలోనే జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయిస్తామని ప్రణాళికలో ప్రకటించడంతో అందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఒకరికి మూడు సెంట్లు చొప్పున కేటాయిస్తామని గత ప్రభుత్వం జీవో జారీ చేసి దరఖాస్తులను స్వీకరించింది. వారికి స్థలాల కేటాయింపు చేయడంతో పాటు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించేందుకు వీలుగా ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాం. ఇళ్లు కట్టుకునేందుకు తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాం.

జర్నలిస్టుల ఇంటిస్థలాలకు సంబంధించి రాష్ట్రంలోని విజయవాడ నున్న సొసైటి, విశాఖపట్నంలోని సొసైటీ, అనంతపురం జిల్లా హిందూపురంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2009 ఫిబ్రవరిలో విశాఖపట్నం జర్నలిస్టులకు ఇంటిస్థలాలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి నిర్ణయించిన ధర చెల్లించినప్పటికీ ఇప్పటివరకు స్థలాలు అప్పగించలేదు. అనంతపురం జిల్లా హిందూపురంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ వారికి అప్పగించలేదు.

గిరిజన ప్రాంతాల్లోని జర్నలిస్టులకు సమీపంలోని మైదాన ప్రాంతాల్లో ఇళ్లస్థలాల కేటాయింపు చేయాలని అభ్యర్థిస్తున్నాం.

రాష్ట్రంలోని జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కోరుతున్నది.

**2. మీడియా కమిషన్ ఏర్పాటుచేయాలి:**

మారిన పరిస్థితుల్లో జర్నలిజం వృత్తి ప్రమాదంలో పడింది. జర్నలిస్టుకు రక్షణ కొరవడండి. రక్షణ లేని వృత్తిగా జర్నలిజం ప్రపంచదేశాల్లో 149వ స్థానంలో ఉంది. ప్రజాస్వామిక దేశమైనప్పటికీ జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, పనిపరిస్థితులు, ఇతర సదుపాయాలు తదితర అంశాలన్నింటిపై అధ్యయనం చేసేందుకు మెరుగైన చర్యలు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వం మీడియా కమిషన్‌ను ఏర్పాటుచేయాలని కోరుతున్నాం. ఈ కమిషన్ పనిచేస్తున్న లేదా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో సీనియర్ జర్నలిస్టులు, ఉన్నత అధికారులతో ఆరునెలల లోపు నివేదిక అందజేసేలా తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

**3. జర్నలిస్టులకు పెన్షన్:**

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. మనరాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించేందుకు వీలుగా ఒక కమిటీని నియమించాలని కోరుతున్నాం. అ కమిటీ నివేదిక ఆధారంగా పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**4. ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక ప్రచురణ పునరుద్ధరణ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాదాపు యాభైయేళ్లకు పైగా ఆంధ్రప్రదేశ్ మాసపత్రికను ప్రచురిస్తోంది. ప్రభుత్వం అమలుచేసే వివిధ కార్యక్రమాలు, పథకాలు, ప్రజాప్రయోజన అంశాల ప్రస్తావన ఈ పత్రికలో ఉండేవి. ఇటీవల కాలంలో ఆ పత్రిక ప్రచురణ నిలిపివేశారు. తిరిగి ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక ప్రచురణ పునరుద్ధరించాలని కోరుతున్నాం.

**5. సమాచార శాఖను బలోపేతం చేయాలి**

ఇంధ్రప్రదేశ్‌లో జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 26 జిల్లాలు ఏర్పాటుచేశారు. అందుకు అనుగుణంగా జిల్లాల్లో సమాచార

శాఖను మరింత పటిష్టం చేయాలని కోరుతున్నాం. అన్ని జిల్లాల కార్యాలయాలకు తగినంత మంది సిబ్బందిని నియమించడంతో పాటు జర్నలిస్టుల సమాచార సేకరణకు వీలుగా కార్యాలయాలను అధునికీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**6. అక్రిడిటేషన్ కమిటీలో ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎలకు ప్రాతినిధ్యం:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మిక శాఖ సమాచారం ఆధారంగా సమాచార శాఖ రాష్ట్ర, జిల్లా అక్రిడిటేషన్ల కమిటీల నియామకంలో ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎలకు ప్రాతినిధ్యం కల్పించింది. అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతర కాలంలో ఆ ఉత్తర్వుల అమలుపై వెనక్కు తగ్గింది. ఆయా కమిటీలలో ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్‌కు, ఎపిబిజెఎకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నాం.

**7. జర్నలిస్టు కమిటీలు:**

జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హోంశాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ, జిల్లాలో ఉన్నత పోలీసు అధికారులతో కూడిన కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కమిటీలు లేవు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వర్కింగ్ జర్నలిస్టు వెల్‌ఫేర్ ఫండ్ కమిటీ కూడా ఏర్పాటు కాలేదు. వర్కింగ్ జర్నలిస్టు వెల్‌ఫేర్ పండ్ కమిటీని తక్షణమే పునరుద్ధరించి ఈ విపత్కర పరిస్థితుల్లో కష్టాల పాలవుతున్న జర్నలిస్టులను ఆదుకునేందుకు వీలుగా తగిన మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు తగిన నిధులు కేటాయించాలని కోరుతున్నాం. ఈ కమిటీల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. వర్కింగ్ జర్నలిస్టు వెల్‌ఫేర్ ఫండ్‌కు 50 కోట్ల రూపాయలను కేటాయించాలని కోరుతున్నాం.

**8. మీడియా అకాడెమీ ఏర్పాటు:**

రాష్ట్రంలో సి.రాఘవచారి ప్రెస్ అకాడెమీ ఉన్నది. మీడియా విస్తృతి పెరిగిన నేపథ్యంలో మొత్తం మీడియాను ఒక ఛత్రం కిందకు తెచ్చేవిధంగా ప్రెస్ అకాడెమీ పేరు మీడియా అకాడమీగా మార్చాలని కోరుతున్నాం. జర్నలిస్టుల నిమిత్తం చేపట్టే కార్యక్రమాలన్నింటికీ మీడియా అకాడెమీ కేంద్రస్థానంగా చేసి గవర్నింగ్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేయాలి. అందులో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ)లకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నాం.

**9. జర్నలిస్టుల అవార్డులు:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా సమాచార శాఖ అధ్వర్యంలో జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అవార్డులను కొన్ని సంవత్సరాలుగా ఇవ్వడం లేదు. ప్రముఖుల పేరిట ఇస్తున్న ఈ అవార్డులు ఇచ్చేందుకు వీలుగా ప్రభుత్వం తగిన చర్యలు గైకొనాలని కోరుతున్నాం.

**10. జర్నలిస్టుల ఉద్యోగ భద్రత:**

వర్కింగ్ జర్నలిస్టు చట్టంతో పాటు ఇతర కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ జర్నలిస్టులు, ఇతర సిబ్బందిని అక్రమంగా తొలగిస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కార్మిక శాఖను ఆదేశించాలని కోరుతున్నాం. అదేవిధంగా అక్రమంగా తొలగించిన జర్నలిస్టులు, ఇతర సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకునే విధంగా కార్మిక శాఖ తగు చర్యలు తీసుకునేందుకు అవసరమైన అదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం.

**11. కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలి:**

కార్మిక శాఖ పరిధిలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు కల్పిస్తున్న బీమా పథకం జర్నలిస్టులకు వర్తింపజేసేందుకు వీలుగా కార్మిక శాఖ కమిషనర్ ప్రతిపాదనలు పంపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకుని జర్నలిస్టులకు బీమా సదుపాయం కల్పించాలని కోరుతున్నాం.

**12. జర్నలిస్టుల ఆరోగ్యబీమా:**

ప్రస్తుతం జర్నలిస్టులకు అమలవుతున్న ఆరోగ్యబీమా పథకం అమలు తీరుతెన్నులపై జర్నలిస్టుల్లో అనేక సందేశాలు తలెత్తుతున్నాయి. చాలాయేళ్ళుగా ఈ పథకం అమలవుతున్నా ప్రతియేటా రెన్యువల్ చేయడంలో చాలా జాప్యం జరుగుతున్నది. ఈ జాప్యాన్ని నివారించి క్రమం తప్పకుండా పథకం కొనసాగేలా చూడాలని కోరుతున్నాం. ఈ పథకం అమలుపై ఎటువంటి సమీక్ష లేదు. జర్నలిస్టుల ఆదాయాలు అతిస్వల్పం. తెల్ల రేషన్ కార్డులు లేకపోయినప్పటికీ ఆరోగ్యబీమా పథకం కార్డులు జారీ చేయాలి. పథకం అమలుపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసేందుకు వీలైన ఏర్పాట్లు ఉండాలి.

**13. జర్నలిస్టుల వృద్ధాశ్రమ ఏర్పాటు:**

జర్నలిస్టుల సామాజిక భద్రత విషయంపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాం. వృద్ధ జర్నలిస్టుల స్థితిగతులు, అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర కేంద్రంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

పై సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం తగిన విధంగా స్పందించి పరిష్కరించాలని కోరుతున్నాం.

కృతజ్ఞతలతో...

భవదీయులు

**(ఎస్.వెంకట్రావు)**
అధ్యక్షులు

**(జి.ఆంజనేయులు)**
ప్రధానకార్యదర్శి
సెల్ నెం: 9866399883

---

## చదవండి! చదివించండి!!



# జర్నలిస్టుల భద్రత, భావప్రకటన స్వేచ్ఛకు ప్రాధాన్యం




ప్రతియేటా నవంబరు 2వ తేదీ జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలకు శిక్షార్హత లేకపోవడాన్ని అంతం చేసే దినంగా ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టులు నిర్వహిస్తారు. అదే సందర్భంలో జర్నలిస్టుల భద్రత, వారి భావప్రకటనా స్వేచ్ఛను పరిరక్షించేందుకు తగిన అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడతారు.

"సంక్షోభాలు, ఆత్యయిక స్థితిలో జర్నలిస్టుల భద్రత" గురించి సంఘర్షణ ప్రాంతాలు, సంక్షోభ పరిస్థితులలో జర్నలిస్టుల రక్షణపై దృష్టి సారించే లక్ష్యంతో ఈ దినోత్సవం ఉద్దేశించారు.

**ఈ అంతర్జాతీయ దినోత్సవ చరిత్ర**

జర్నలిస్టులపై నేరాలకు శిక్షార్హత లేని అంతర్జాతీయ దినోత్సవాన్ని నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2013లో నిర్ణయించింది. ఈ దినోత్సవాన్ని మొదటిసారిగా నవంబర్ 2, 2013న జరుపుకున్నారు. 2012లో మాలిలో హత్యకు గురైన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టుల స్మృతిగా ఈ దినోత్సవం జరుపుతున్నారు. జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలకు శిక్షార్హత లేకపోవడం మానవహక్కుల ఉల్లంఘనగా పరిగణించాలని, చట్టాన్ని తక్కువ చేయడమే అవుతుందని ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ ప్రకటించింది.

2013 నవంబరు 2 నుంచి ప్రతియేటా ఈ దినోత్సవాన్ని ప్రపంచమంతటా జరుపుకుంటున్నారు. జర్నలిస్టులపై జరిగే నేరాలపై శిక్షార్హత లేకపోవడం అనే అంశంపై అవగాహన పెంచుకోవడానికి, జర్నలిస్టుల భద్రత, భావప్రకటనా స్వేచ్ఛకు వారి హక్కును పరిరక్షించడానికి ఇది ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది.

ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు అవిశ్రాంతంగా పనిచేస్తున్న లాభాపేక్షలేని సంస్థ జర్నలిస్టుల పరిరక్షణ కమిటి (సి.పి.జె) చేస్తున్న సేవలు ఈ దినోత్సవానికి మరింత ప్రేరణగా మారింది. సిపిజె 1992 నుంచి జర్నలిస్టులపై జరుగుతున్న హత్యాకాండను ఎప్పటికప్పుడు అక్షరరూపం ఇస్తోంది. ఈ సమస్యను బాగా అవగాహన చేసుకునేందుకు ఇది మంచి వనరుగా ఉపయోగపడుతుంది.

**ఇటీవలి కాలంలోని సంఘటనలు**

ఇటీవలి సంవత్సరాలలో జర్నలిస్టులపై నేరాలకు శిక్షార్హతను అంతం చేసే అంతర్జాతీయ దినోత్సవం చాలా ముఖ్యమైనదిగా మారింది. ఈ మధ్య కాలంలో తమ పనికి ప్రతీకారంగా హత్యలకు గురవుతున్న జర్నలిస్టుల సంఖ్య తగ్గుతూ వస్తోంది, అయితే ప్రపంచవ్యాప్తంగా జైళ్లలో ఉన్న జర్నలిస్టుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సిపిజె ప్రపంచవ్యాప్తంగా 293 మంది జర్నలిస్టులు 2022లో అరెస్టయినట్టు నమోదు చేసింది, 1992 నుంచి సిపిజె అక్షరబద్ధం చేసిన వివరాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ.

జర్నలిస్టులపై జరుగుతున్న నేరాలకు శిక్షలు విధించకపోవడం అనేక ప్రతికూల పరిణామాలకు దారితీస్తోంది. జర్నలిస్టుల స్వీయ సెన్సార్‌షిప్‌కు ఇది దారి తీస్తుంది, సమాచార ప్రవాహాన్ని, భావప్రకటనా స్వేచ్ఛను అణిచివేస్తుంది. ఇది జర్నలిస్టుల్లో భయం, బెదిరింపు వాతావరణాన్ని కూడా సృష్టిస్తుంది, వారి ఉద్యోగాలు చేయడం కష్టతరం చేస్తుంది.

జర్నలిస్టుల రక్షణను పరిరక్షించుకునేందుకు, హక్కులను కాపాడుకునేందుకు తగిన కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈ దినోత్సవ సందర్భం వినియోగించుకోవడానికి మంచి అవకాశం. వృత్తి నిర్వహణకు అంకితమై తమ జీవితాలను ఫణంగా పెట్టి

అమరులైన జర్నలిస్టులను స్మరించుకునేందుకు, ఆ బాధ్యతలో జైళ్లపాలైన జర్నలిస్టుల సాహస కృత్యాలను స్మరించుకునేందుకు, పత్రికాస్వేచ్ఛను పరిరక్షించేందుకు పునరంకితం కావాలని దీక్షాబద్ధులమయ్యేందుకు ఉద్యుక్తులమయ్యే సందర్భమిది.

**ఈ దినోత్సవ ప్రాముఖ్యత**

జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలకు శిక్షార్హతను అంతం చేసే అంతర్జాతీయ దినోత్సవం అనేక కారణాల రీత్యా చాలా ప్రాధాన్యమైన రోజు.

జర్నలిస్టులపై నేరాలకు శిక్ష పడని విషయంపై అవగాహన పెంపొందించుకోవాలి. చేసిన నేరాలకు చట్టపరమైన జవాబుదారీతనం లేకపోవడమే ఈ శిక్షార్హత. జర్నలిస్టులపై నేరాలు శిక్షార్హత లేకుండా జరిగినప్పుడు, అది భయం, బెదిరింపు వాతావరణాన్ని సృష్టిస్తుంది. జర్నలిస్టులపై ఎటువంటి పరిణామాలు లేకుండా దాడి చేయవచ్చనే సందేశాన్ని పంపుతుంది. ఇది స్వీయ–సెన్సార్షిప్‌కు దారి తీస్తుంది. భావప్రకటనా స్వేచ్ఛపై ఇది తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తుంది.

జర్నలిస్టుల భద్రత, రక్షణ కోసం నిరంతరం పాటుపడాలి. జర్నలిస్టులు శక్తివంతమైన వ్యక్తులను ప్రభావితం చేయడం, ప్రజలకు తెలియజేయడం ద్వారా సమాజంలో కీలక పాత్ర పోషిస్తారు. అయినప్పటికీ, వారు తరచూ వారి పనిలో హింస, వేధింపులు, జైలు శిక్షలతో సహా గణనీయమైన నష్టాలను ఎదుర్కొంటారు. జర్నలిస్టులకు వ్యతిరేకంగా నేరాలకు శిక్షార్హత లేని అంతర్జాతీయ దినోత్సవం అనేది జర్నలిస్టులను రక్షించడానికి, వారు సురక్షితంగా, స్వేచ్ఛగా పని చేసే వాతావరణాన్ని సృష్టించడానికి మరింత కృషి చేయాలని ప్రభుత్వాలు, ఇతర భాగస్వాములకు పిలుపునిచ్చే రోజు.

ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టులకు సంఘీభావం వ్యక్తం చేసే కార్యక్రమాలు చేపట్టాలి. జర్నలిస్టులు అనేక దేశాల్లో హింస, సెన్సార్షిప్, జైలు శిక్ష వంటి ముఖ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సంఘీభావం తెలిపే రోజు. అలాగే వారు ధైర్యం కోల్పోకుండా పునరుత్తేజం పొందేందుకు వీలైన కార్యక్రమాలు చేపట్టాలి.

**జర్నలిజం – ముఖ్యమైనదే కాక ప్రమాదకరమైన వృత్తి**

సుస్థిర అభివృద్ధికి, మానవ హక్కుల పరిరక్షణలో, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుంది. దురదృష్టవశాత్తు, ఇది ఒక ప్రమాదకరమైన వృత్తి, చాలా సందర్భాలలో జర్నలిస్టు హత్యలు పరిష్కరించబడలేదు, పదికి తొమ్మిది సంఘటనల్లో పరిస్థితి ఇదే.

– యునెస్కో అబ్జర్వేటరీ ఆఫ్ కిల్డ్ జర్నలిస్ట్స్ అందించిన సమాచారం ప్రకారం, 1993 నుండి 1,600 మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

– ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండింటిలోనూ ముఖ్యంగా సంఘర్షణలు లేని ప్రాంతాల్లో జర్నలిస్టులపై వివిధ రకాల బెదిరింపులు పెరుగుతున్నాయి,

– జైళ్లలో ఉన్న జర్నలిస్టుల సంఖ్య రికార్డు స్థాయికి చేరుకుంది. ఆన్‌లైన్ హింస, ముఖ్యంగా మహిళా జర్నలిస్టులను ఉద్దేశించి, వేధింపులు స్వీయ సెన్సార్షిప్‌కు, కొన్ని సందర్భాల్లో భౌతిక దాడులకు దారితీస్తున్నాయి.

– జర్నలిస్టులు వార్తాసేకరణ సందర్భంలో ఎక్కువ సందర్భాలలో నిరసనకారులు, నటులు, భద్రతా దళాల నుంచి ఎక్కువగా దాడులను ఎదుర్కొంటున్నారు.

– ఈ బెదిరింపులు మహిళా జర్నలిస్టులను మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారిని అసమానంగా ప్రభావితం చేస్తాయని బహుళ నివేదికలు, అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**జర్నలిస్టుల భద్రతపై ఐక్యరాజ్యసమితి కార్యాచరణ ప్రణాళిక**

జర్నలిస్టుల భద్రతపై ఐక్యరాజ్యసమితి రూపొందించిన ప్రణాళిక జర్నలిస్టులపై దాడులకు శిక్షార్హత అంతం చేయడానికి తొలి ప్రయత్నం జవాబుదారీతనం లేకపోవడాన్ని పరిష్కరించేందుకు ఐక్యరాజ్యసమితి ప్రాధాన్యమిచ్చింది. ఐక్యరాజ్యసమితి సంస్థలు, జాతీయ అధికారులు, మీడియా, పౌర సమాజ సమూహాలతో సహా వివిధ వర్గాలను ఇందులో భాగస్వాములను చేస్తుంది.

జర్నలిస్టుల భద్రతపై ఐక్యరాజ్యసమితి మరింత దృష్టిని సారించింది. అందుకు అనుగుణంగా చేపడుతున్న చర్యల కారణంగానే పెరుగుతున్న డిక్లరేషన్‌లు, తీర్మానాలు ఇతర అధికారిక పత్రాలలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కూడా మానవ హక్కులపై చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులను రక్షించడం ఇప్పుడు 2030 సుస్థిర అభివృద్ధి అజెండాలో ఒక భాగం. అదనంగా, ప్రభుత్వాలు, పౌరసమాజ భాగస్వామ్యంతో పలు సంకీర్ణాల ఏర్పాటుకు దారితీసింది. జర్నలిస్టుల రక్షణ దృష్టిలో పెట్టుకుని 50 దేశాల్లో జాతీయ రక్షణ వ్యవస్థ ఏర్పాట్లలో పలు మార్పులకు దోహదపడింది.

అయినప్పటికి అనేక సవాళ్ళు మిగిలే ఉన్నాయి. జర్నలిస్టుల దాడులపై నిరోధానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. కొత్త మార్గాల్లో సరికొత్త బెదిరింపులు వెలుగు చూస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి

(తరువాయి 12 పేజీలో)



# పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి గీటు రాయి: ఏపీడబ్ల్యూజేఎఫ్

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్న పురస్కరించుకుని చిత్తూరు జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్వర్యంలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. ఆ సందర్భంగా సమావేశం నిర్వహించి వృత్తి విలువలు కాపాడేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వివిధ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో నాలుగవ మూల స్తంభం పత్రికలేనని ఏపీడబ్ల్యూజె ఎఫ్ జిల్లా కన్వీనర్ వరదరాజులు అన్నారు. నవంబరు 16వ తేదీ మధ్యాహ్నం చిత్తూరు నగరంలోని గంగనపల్లిలో ఉన్న మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జయరాజ్, కేశవులు, జయచంద్ర, ప్రకాష్, దినేష్, రెడ్డి, బాలు, కుబేర, నాగరాజు, మురళి, తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజ్యంలో అన్యాయాలు అక్రమాలను ప్రశ్నించాలన్నా, ప్రజల పక్షాన నిలబడే ఏకైక వజ్రాయుధం పత్రికలే అన్నారు. నవ సమాజ నిర్మాణానికి నాలుగవ మూల స్తంభం పత్రికలని, ప్రభుత్వం పత్రికా విలేకరులకు సమచిత స్థానం గౌరవం కల్పించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం నిరాశ్రయుల వసతి గృహంలో నిరాశ్రయులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**చిత్తూరులో పండ్ల పంపిణీ**

జాతీయ పత్రిక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన చిత్తూరులో పట్టణ నిరాశ్రయుల వసతిగృహంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అన్నదానం. పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

## జర్నలిస్టుల భద్రత

(11వ పేజీ తరువాయి)

ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడానికి పునరుద్ధాటించడానికి, పునఃనిర్మించడానికి, పునఃస్థాపన ప్రయత్నాలకు 10వ వార్షికోత్సవం కీలకమైన అంశంగా గుర్తించింది.

**2 నవంబర్ 2024 ప్రత్యేక రోజు**

నవంబర్ 2, 2024 జర్నలిస్టులపై నేరాలకు శిక్షార్హతను అంతం చేసే అంతర్జాతీయ దినోత్సవం ప్రధాన వేదికగా ఉంది, జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకున్న నేరాలకు శిక్షార్హత గురించిన ఆందోళనకు ప్రాధాన్యం ఇస్తుంది. జర్నలిస్టుల భద్రత కోసం వాదించాల్సిన అవసరాన్ని, భావప్రకటనా స్వేచ్ఛకు వారి ప్రాథమిక హక్కును కాపాడవలసిన అవసరాన్ని గుర్తుచేస్తుంది. అవగాహన పెంపొందించడం ద్వారా జర్నలిస్టుల పనివాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం జరగాలి. జర్నలిస్టులు ఎలాంటి భయాలకు లోనుకాకుండా తమ వృత్తి ధర్మాన్ని బాధ్యతతో నిర్వర్తించేందుకు అనువైన పరిస్థితులు నెలకొనేందుకు వీలైన కృషి జరిగే దిశగా ఈ యేడాది జరిగే ఈ దినోత్సవం పునరంకితం కావాలి.

**Mirabal sisters, opponents of Rafael Trujillo, dictator of Dominican Republic, were murdered on 25.11.1960.**



Patria, Minerva and Maria Teresa Mirabal came from a rich family in the Dominican Republic's central Cibao region. They and their husbands resisted the dictatorship of Rafael Trujillo. Minerva, the first woman graduate from law school in the Dominican Republic, rejected Trujillo's advances at a party. She was repeatedly harassed by his forces. Trujillo's regime was brutal. He massacred lakhs of Haitians, cracked down harder in the wake of the Cuban Revolution in 1959. The butterflies (Mirabal sisters) helped and lead 1959 June 14th Movement. The sisters and their husbands were arrested by the secret police. The sisters were released. On their way to visit their husbands in jail they and their driver were killed on 25.11.1960 by Trujillo's men. The butterflies became martyrs. Their actions and assassination played key role in modern Dominican history. The nation finally broke free of the Trujillo regime.

---



**Bernhard Kruger in captivity after WW II for forging British and US currencies in WW II. He was born on 26.11.1904.**

Kruger was member of Nazi Party, Major in Nazi Party paramilitary and leader of intelligence agency foreign branch during World War II. He falsified passports and documents. In Operation Bernhard he forged 60 crore value pound notes to fund Germany. This counterfeiting operation ended in 1944. He succeeded in forging American dollar notes. Kruger was a murderer. After the war he was detained by the British for two years, later by the French for a year for forging documents. Was returned to Germany in 1948. In 1950s due to lack of evidence he was acquitted by a denazification court. Eventually he worked for a company to produce special paper for the Operation Bernhard Forgeries. Died in 1989.

---

**US imposed sanctions against Nicaragua on 27.11.2018 accusing Rosario Murillo Vice Prez, w/o Prez Daniel Ortega, of human rights' abuses**



Rosario Murillo is the Vice President of Nicaragua since 10.1.2017, First Lady of Nicaragua from 1985 to 1990 and since 2007 as the wife of President Daniel Ortega. She is known for her New Age religious beliefs and practices. Protests against Ortega's govt broke out in July 2018. Murillo was targeted by US Prez Trump on 27.11.2018 with sanctions on her and her husband's govt. In Aug 2021 the EU alleged her to have violated human rights. On 20.11.2024 Ortega proposed to amend constitution to extend his term from 5 to 6 yrs and to declare Murillo as Co-president. The National Assembly passed it in the first reading on 22.11.2024. Second reading is scheduled in Jan 2025.



# ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నవంబరు 5వ తేదీ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయావరణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కన్వీనర్ జి.మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50% రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావం నుండి జర్నలిస్టుల హక్కుల కోసం ,రాయితీల కోసం జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు సూర్య నరసింహారెడ్డి టీవీ9 జవహార్ కార్యదర్శి స్వతంత్ర న్యూస్ షాషావలి, మండల అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు ఎం. రఘురామిరెడ్డి , మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు నేను సైతం మధు, సీనియర్ జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి వెంకటేశ్వర్లు ,ఈనాడు వెంకట రాముడు, జర్నలిస్ట్ సంఘం నాయకులు ఈనాడు నగేష్, ఏబీఎన్ రమణ, టీవీ 5 సుబ్బయ్య, 10 టీవీ శ్రీకాంత్, టి వి ఓబులేసు, తెలుగు ప్రభ సాగర్, దిశ కుమారస్వామి, మనోహర్, దస్తగిరి, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

---



## Nancy Astor, American born first elected Female MP in the British House of Commons took her seat on 28.11.1919.

Divorcee Nancy Langhorne Shaw married hotel heir Waldolf Astor in 1906. Their home at Cliveden became political salon in the early 20th century. Nancy began her political career after her husband succeeded to the House of Lords. She was elected in her husband's former seat in 1919. Became the first woman in the House of Commons. Held her seat until retirement in 1945. Though not a suffragette, Astor's political career set an important precedent. She advocated for women's participation in public life. Her political views were controversial. She initially regarded Nazism in good light. Was antisemitic and sometimes xenophobic. Born on 19.5.1879 in Danville, Virginia, US. Died at 84 on 2.5.1964.



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం నవంబరు 7వ తేదీ కాకినాడలో జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు వి.నవీన్‌రాజ్ అధ్యక్షత వహించారు. జిల్లాలో సంఘ పటిష్టతకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సమావేశం చర్చించింది. జర్నలిస్టుల పిల్లలకు విద్యారాయితీ గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళాలని నిర్ణయించారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో బాధిత జర్నలిస్టులకు అందజేస్తున్న సహాయక చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టేందుకు కృషి చేయాల్సి ఉందని సమావేశం అభిప్రాయపడింది. సంఘ నిర్మాణంపై దృష్టి సారించి అన్ని నియోజకవర్గ కమిటీల పనితీరును మరింతగా మెరుగుపరిచేందుకు వీలుగా ఆయా కమిటీలకు సహకారం అందించాలని నిర్ణయించారు. జిల్లా కమిటీలో ఆయా ప్రాంతాల నుంచి బాధ్యులుగా ఉన్నవారి స్థానిక నియోజకవర్గ కమిటీలను మరింత రెగ్యులర్‌గా సమావేశపరిచి చురుకుగా పనిచేసేందుకు సంసిద్ధం చేయాలని సూచించారు. సమావేశానికి అన్ని ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.








నంద్యాల జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల ఫీజులలో 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోకన్వీనర్ కాకర్ల శివ నంద్యాల నియోజకవర్గ కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి జాషువా, పలువురు జర్నలిస్టులు.



కాకినాడ సిటీ నియోజకవర్గం కమిటీ సమావేశం అధ్యక్ష కార్యదర్శులు వాసంశెట్టి శ్రీనివాసరావు, పుర్రె త్రినాధ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు నవీన్ రాజ్ పాల్గొని సంఘ బలోపేతానికి పలు సూచనలు చేశారు.



ఏలూరు జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వేట్రీ సెల్వికి విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులతో చర్చించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

---



పుంగనూరు నియోజకవర్గ కేంద్రంలో జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ కు వినతి పత్ర సమర్పిస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు



# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో 50% ఫీజు రాయితీ కల్పించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు అక్టోబర్ 15 గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని అందిస్తూ సమాజ అభివృద్ధి ని కాంక్షిస్తూ గౌరవప్రదమైన పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగి ప్రభుత్వ గుర్తింపు పొందిన అక్రిడేషన్ కార్డు కలిగి వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో పనిచేస్తూ చాలీచాలని జీతాలతో ఆర్థికంగా వెనుకబడి సమాజ శ్రేయస్సుకై ముందుకు సాగుతున్న నేపథ్యంలో జర్నలిస్టు పిల్లల భవిష్యత్తు నిమిత్తం వారి చదువు కొరకు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు కట్టి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత టిడిపి ప్రభుత్వంలో పాత్రికేయుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి అన్ని ప్రైవేటు పాఠశాలలో పాత్రికేయ జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ అందించడం జరిగింది. ఈ నేపథ్యంలో నూతన కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టు పిల్లల చదువు నిమిత్తం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ అందించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ కనపర్తి రత్నాకర్, జిల్లా కమిటీ సభ్యులు పట్నాల సాయి కుమార్, అజయ్ ఇండియన్, శామ్యూల్, వేముల రాజేష్, కొండవీటి పుల్లారావు, మహేష్ వరదల, సుధీర్, సయ్యద్ కరిముల్ల, యం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి  కృషి చేయాలి



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమాచార వారధిగా ఉంటూ  సమాజానికి  సేవలను అందిస్తున్న జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి  ఎన్ డి ఏ ప్రభుత్వం  సహకారం అందించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టి ఇన్చార్జ్ పరుపుల తమ్మయ్యబాబుని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల లోవరాజు కోరారు. ఏలేశ్వరం మండలం లింగంపర్తిలోని ఆయన పార్టీ కార్యాలయంలో "ది శంఖవరం ప్రెస్ క్లబ్" పాత్రికేయుల బృందం నవంబరు 12న ఏలేశ్వరంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తమ్మయ్యబాబుకు ఈ పాత్రికేయులు అందరినీ  ప్రెస్ క్లబ్ పాలకవర్గం, సభ్యుల పేరుపేరునా ది శంఖవరం ప్రెస్ క్లబ్ సలహాదారు బోట్ల లోవరాజు ఆయనకు పరిచయం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి మూడు మండలాల పాత్రికేయులకూ ప్రభుత్వం ఇండ్ల స్థలాలను ఇచ్చినప్పటికీ , శంఖవరం మండలం ఏర్పాటు చేసి సుమారు 40 ఏళ్ల అయినా పాత్రికేయులకు ఇండ్ల స్థలాలను ఇవ్వక పోవడంతో తొలి తరం పాత్రికేయుల నుంచి ఇప్పటి పాత్రికేయుల వరకూ అందరూ నష్టపోతున్నామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల లోవరాజు ఆయనకు వివరించారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో కేవలం ప్రభుత్వం గుర్తించిన (అక్రిడిటెడ్) పాత్రికేయుల పిల్లలకు మాత్రమే వర్తింప చేస్తున్న 50 శాతం రుసుము రాయితీ సౌకర్యాన్ని ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్నదని, దీనిని సవరిస్తూ అక్రిడిటేషనుతో నిమిత్తం లేకుండా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలు అందరికీ 50 శాతం రాయితీ వర్తించేలా వెసులుబాటును కల్పించాలని ఫెడరేషన్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల లోవరాజు కోరారు.

**పాత్రికేయులకు తోడ్పాటు**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య  వారధిగా అనునిత్యం పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడానికి జనసేన పార్టీ తన వంతు కృషి చేయడమే కాకుండా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి  పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్యబాబు హామీ ఇచ్చారు. ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేళంగి హరినాథ్, , కార్యదర్శి గుండ్ర శివగణేష్, సహాయ కార్యదర్శి రేలంగి దొరబాబు, ఉ పాధ్యక్షులు బత్తిన తాతాజీ కోశాధికారిగా గొర్లి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు జక్కల నాగసత్యనారాయణ,  సభ్యులు నక్కా గంగా నాగేశ్వర్రావు, ఉరుకుట్టి వెంకటరమణ, నెల్లిపూడి కృష్ణ,దాసరి శ్రీనివాసరావు,  కోలా చంద్రరావు,జి.అపురూప్,పులి రాధాకృష్ణ, , నక్కా శ్రీనివాసరావు, బైరా రామారావు, సకిరెడ్డి గోవింద్, పర్వత రామకృష్ణ ఉన్నారు.

# అలసిపోక..బెదరిపోక రాసి రాసి రంపాన..!

అలసిపోక..బెదరిపోక
రాసి రాసి రంపాన..!

రాసే కలంపై
దూసే కత్తి..
నాలుగో స్తంభాన్నీ
విడిచిపెట్టని అరాచకం..

ప్రశ్నించే నోరు..
నిలదీసే నైజం..
ఈ రెండూ జర్నలిజానికి
అర్హతలైతే..
అవే దుర్మార్గానికి కంటకాలు..

జర్నలిస్టులంటే
చెప్పిందే రాయాలి..
తప్పును కప్పి పుచ్చాలి..
బానిసగా బ్రతకాలి..
అలా కాక నిలదీస్తే..
తప్పును తప్పని చెబితే
కలం ప్రతికూలమైతే
హింస..దౌర్జన్యం..
అవమానం..
కొట్టుడు...నరుకుడు..
ఇదే ఇదే నయా రూలు..
దౌర్జన్యమే
దునియాలో రూలింగు...!

ఇష్టం వచ్చిన రీతిలో
సాగే ఇసుక దందా..
నచ్చిన రీతిలో చేసే
రియలెస్టేట్ వ్యాపారం..
అదే హుందా..
రాజకీయంగా పెద్ద హోదా..
అదేమని రాస్తే..
నిజాల నిగ్గు తేలిస్తే..
లంచాలకు వశం కాకుంటే
శవమైపోలేదాజి
సుభాష్ మ'హతో'..!

అక్రమాలను
అక్షరాలతో ఎండగడితే
ఎస్ యు వి వాహనం
తొక్కుకుంటూ పోదా..
ఓ జర్నలిస్టూ..
అలా నీ నిజాయితీ
కాదా వృధా..!

బీహార్లో హింస నిత్యకృత్యం..
అక్కడ సత్యంపై
రోజూ అకృత్యం..
పెన్నును చూస్తేనే
పేలుతుంది గన్ను..
రాజకీయమే
దౌర్జన్యానికి దన్ను..
ఇవన్నీ రాసి రాసి
దుర్మార్గుల కలికి
విమల్ యాదవ్ బలి..!

గౌరీ లంకేస్..
బెంగళూరు నడిబొడ్డున
సొంత ఇంట్లోనే
కర్కశంగా బలైపోతే
నివ్వెరపోయింది లోకం..!

నిజానికి ఇలా అయితే
నిజం రాయాలన్న ఇజాన్నే
మర్చిపోవాలి జర్నలిజం..
కానీ ఊరుకోదే కలం..
ఎదురు తిరిగినా కాలం..
రోజుకో కలకలం..
అలాగే సాగుతూ కలకాలం..!

ఎవడో ఏదో అన్నాడని..
ఇంకెవడో బెదరించాడని..
ఆగిపోతే జర్నలిస్టు
ఎలా అవుతాడు..
సమాజంలో అవినీతి వ్రణం..
దాన్ని కాల్చేసే నిప్పు కణం..
సాగుతూనే ఉంటుంది
ఈ రణం..
జీతం లేకున్నా..
జీవితమే పోయినా..!
పోయేదాకా రాసుకుంటూనే
పోతాడు..కలం వీరుడు..!!

ఎలిశెట్టి సురేష్ కుమార్
జర్నలిస్ట్
9948546286



# ఫీజు రాయితీపై కలెక్టర్ సానుకూల స్పందన

విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరి పిల్లలకు స్కూల్ ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్‌కు ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్టి జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియున్ల విశాఖ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబరు 11న కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌ను కలిసి స్కూల్ ఫీజు రాయితీ విషయమై వినతి పత్రం సమర్పించారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ్‌లు ఇందుకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. తాజాగా తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాల్లో అక్కడ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించిన విషయాన్ని వివరిస్తూ, అందుకు సంబంధించిన ఉత్తర్వులను అందజేశారు. 2016 నుంచి విశాఖ ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టులకు ఫీజు రాయితీ కల్పించిన ఉత్తర్వులను కూడా కలెక్టర్‌కు సమర్పించారు. దీంతో వాటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విశాఖ జిల్లాలో కూడా జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ కల్పించే విషయమై తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణ్‌లు మాట్లాడుతూ స్కూల్ ఫీజుతో పాటు, ఇంటర్‌కు సంబంధించి కూడా గతంలో కొన్ని కళాశాలలు జర్నలిస్టులకు రాయితీ ఇవ్వడం జరిగిందని, కాబట్టి ఆ దిశగా కూడా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్‌మోహన్, శ్రీనివాసరావు. జిల్లా నాయకులు పితాని ప్రసాద్, శివప్రసాద్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.





# నకిలీల ఆట కట్టించండి

## జిల్లా ఎస్పీ ని కోరిన ఫెడరేషన్

సోషల్ మీడియా పేరుతో హల్ చల్ చేస్తున్న నకిలీ విలేకరుల ఆగడాలకు అడ్డుకట్టవేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధులు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ను కోరారు. ఎస్పీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పరిధిలో నకిలీ విలేకరుల హవా ఎక్కువగా ఉందని, బైకులపై, కార్లపై ప్రెస్ స్టిక్కర్స్ పెట్టుకుని ఛలామణి అవుతున్నారని అన్నారు. దీనిపై సత్వర చర్యలు చేపట్టి నకిలీ విలేకరుల బెడద నివారించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సదరు రిపోర్టర్ అక్రిడేషన్ కార్డు లేదా పత్రికల యాజమాన్యాలు ఇచ్చిన ఐడెంటిటీ కార్డు విధిగా పోలీసులకు చూపాలి. లేనిపక్షంలో సదరు వాహనాన్ని సీజ్ చేసి నకిలీగా చెలామణీ అవుతున్న వ్యక్తి పై కేసులు నమోదు చేయాలని కోరారు. అలాగే అధికారిక కార్యక్రమాలకు సోషల్ మీడియా ప్రతినిధులు హాజరు అవుతున్నారని, ఈ కారణంగా నిజమైన జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి కార్యక్రమాలకు చెక్ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు భాషా, జూమ్ శేఖర్, నాగ, నటరాజ్, నాగు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు విజ్ఞప్తి


ఆడపిల్లల్లో క్యాన్సర్ నిరోధానికి వాక్సిన్ వేసే కార్యక్రమంలో విశాఖపట్నం జర్నలిస్టుల ఆధ్వర్యంలో జరగనున్నది. ఆసక్తిగల జర్నలిస్టుల పిల్లల పేర్లు నమోదు చేయించండి. చైతన్య స్రవంతి అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రహమాన్ సహకారంతో విశాఖపట్నంలో డిసెంబర్ నెల మొదటి వారంలో 9 నుండి 18 ఏళ్ల జర్నలిస్టులకు చెందిన ఆడపిల్లలకు ఉచిత క్యాన్సర్ వ్యాక్సిన్ వేస్తున్నందున వారి వారి పేర్లను తక్షణమే పి.నారాయణ్, అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్,విశాఖపట్నం జిల్లా,సెల్ నెంబర్ 9849147350 వాట్సాప్ నెంబర్ కు తెలియజేయాల్సిందిగా విజ్ఞప్తి. ఇదివరలో పంపిన వారు మరల పంపాల్సిన పనిలేదు.



## ఫీజు రాయితీపై కర్నూలు డిఈవోతో భేటీ

వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు విద్యలో 50 శాతం రాయితీపై కలెక్టర్‌కు వినతిని అందించడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు శివ కుమార్ అధ్యక్షతన నవంబరు 14న జిల్లా కన్వీనర్ నాగేంద్ర ,నగర సహాయ కార్యదర్శి సునీల్ కుమార్,నగర నాయకులు బ్రహ్మయ్య, విజయ కరణ్, ఎర్రమల, నర్సిరెడ్డి, పర్వ, సుందర్ రాజులు డిఇఓ శ్యాముల్ పాల్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టుల పిల్లల విద్య రాయితీ పై చర్చించారు. త్వరలో కలెక్టర్ ఆదేశానుసారం ఉత్తర్వులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ పోరాట ఫలితంగా త్వరలో జర్నలిస్టుల పిల్లలకు విద్యలో రాయితీ అందనుంది.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో దీపావళి



ప్రతీ ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా దీపాలు పండుగను జరుపుకోవాలని విశాఖ నగర (సౌత్) శాంతిభద్రతలు విభాగం ఏసిపి టి త్రినాథ్ అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ గాజువాక యూనిట్ అధ్యక్షుడు పితాని సూర్యప్రసాద్ అధ్యక్షతన గాజువాకలో అక్టోబర్ 30 ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన దీపావళి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జర్నలిస్టులకు దీపావళి బాణాసంచాను అందజేసి అనంతరం ప్రసంగించారు. ప్రతి ఒక్కరి జీవితంలో దీపావళి వెలుగును నింపాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. జర్నలిస్టు మిత్రులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ అతిథి రైజ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే జర్నలిస్టులందరూ కలసి దీపావళి వేడుకలను నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్యపరంగా ఏ సమస్య వచ్చినా తమ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు తాము సిద్ధమని ఆయన జర్నలిస్టుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఒక కుటుంబ సభ్యుడిగా తాను జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటానని డాక్టర్ అవినాష్ పేర్కొన్నారు. డాక్టర్ అవినాష్ చేతుల మీదుగా జర్నలిస్టులకు దీపావళి బాణాసంచాను అందజేశారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు డి. నారాయణరావు మాట్లాడుతూ ఐకమత్యంతో ఉండాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. యూనియన్ అధ్యక్షుడు పితాని సూర్యప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని, జర్నలిస్టులకు తమ యూనియన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. యూనియన్ గౌరవ సలహాదారులు ఎల్.రాజు, ఎం కామేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు ఐ. కృష్ణమూర్తి, కే. పీ. నాయుడు, యూనియన్ కార్యదర్శి ఎన్. నాయుడు బాబు, ఉపాధ్యక్షుడు ఎం. గిరిబాబు, టి. రమణారావు, కార్యనిర్వాహక కార్యదర్శి బి శిరీష, లక్ష్మీనారాయణ బాలు, కోశాధికారి జి. రాంబాబు, సహాయ కార్యదర్శులు జి రాజు, సంతోష్, సిద్ధిక్, బ్రాడ్కాస్టింగ్ నాయకులు శశిభూషణరావు, ఏ. సురేష్, కార్యవర్గ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, ఆనంద్, గణేష్, సుధాకర్, పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాణ్యంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో పాణ్యం నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రమేష్, రంగస్వామి, మండల అధ్యక్షుడు ఏకే శ్రీనివాసులు, సుధాకర్ అప్సర్ భాష, శ్రీనివాసులు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.**

# 1898, అవర్ లాస్ట్ మెన్ ఇన్ ఫిలిప్పైన్స్

**(2016) (స్పానిష్ సినిమా)**

**– బాలాజీ** (కోల్‌కతా)




అసంఖ్యాక ద్వీప సముదాయాలను 'ఆర్కిపాలెగో' అంటారు. ఫిలిప్పైన్స్ దేశం అటువంటిదే. ఏడువేలకు పైగా చిన్నా పెద్దా దీవుల సమూహమిది. ఇక్కడి దీవుల్లో స్థానిక మూలవాసులే కాక వివిధ చారిత్రక కాలాల్లో ఇతర దేశాల నుండి తీసుకురాబడిన బానిసలూ, సైనికులూ బస చేశారు. ఫిలిప్పైన్స్‌లో దాదాపు 333 యేళ్ళ పాటు స్పెయిన్ దేశపు వలసపాలన కొనసాగింది. అసలు ఫిలిప్పైన్స్ అన్న పేరే స్పానిష్ రాజు రెండవ ఫిలిప్ పేరు మీదుగా వచ్చింది.

**ఫిలిప్పైన్స్‌లో స్పెయిన్ వలసవాద చరిత్ర:**

1521 లో ఫిలిప్పైన్స్ దీవుల్ని సందర్శించిన ఐరోపా యాత్రికుడు ఫెర్డినాండ్ మెగలాన్. ఈయన యాత్ర ఎంతో కాలం సాగలేదు. స్థానిక తెగలతో జరిగిన మక్టన్ యుద్ధంలో అతడ్ని చంపేశారు. మళ్ళీ నాలుగు దశాబ్దాల తర్వాత 1565 లో మిగువల్ లోపెజ్ డీ లెగజ్పీ అనే ఆయన దండయాత్రతో ఈ దీవుల్లో స్పెయిన్ పాలన ప్రారంభమైంది. ఈ దేశానికి పేరు పెట్టింది ఈయనే. స్పెయిన్ పాలకులు తమ క్రైస్తవ (రోమన్ కాథలిక్) మతాన్ని మూలవాసులపై రుద్దారు. స్పెయిన్ పాలన మూడు శతాబ్దాలకు పైగా కొనసాగింది. స్థానికుల్లో వలసపాలనకు వ్యతిరేకంగా అసహనం కూడా పెరగసాగింది. చివరికి 1896లో స్పెయిన్ పాలనకు వ్యతిరేకంగా ఫిలిప్పైన్స్ విప్లవం మొదలెక్కింది. మరోవైపు అమెరికా సామ్రాజ్యవాదులు ఫిలిప్పైన్స్‌లోకి ప్రవేశించి స్పెయిన్‌తో యుద్ధం కొనసాగించారు. ఫిలిప్పైన్స్ విప్లవకారులు తమ ఎత్తుగడలో భాగంగా అమెరికాకు సహకరించారు. ఈ ఉమ్మడి దాడి ఫలితంగా స్పెయిన్ ఓడిపోయింది. 1898 డిసెంబరు 10 వ తేదీన 'పారిస్ సంధి' కుదుర్చుకుని ఫిలిప్పైన్స్‌ను అమెరికన్లకు అప్పజెప్పి తను వెనుదిరిగింది. (ఆ తర్వాత ఫిలిప్పైన్స్ స్వాతంత్ర్య వీరులు అమెరికన్లతో పోరాడారనుకోండి, అది వేరే విషయం.)

ఈ చిన్న ఉపోద్ఘాతం తర్వాత సినిమా విషయానికొద్దాం. ఈ సినిమా కథ 1898 – 99 మధ్య కాలానిది. అంటే ఫిలిప్పైన్స్‌లో స్పెయిన్ పాలన అంతమై, అమెరికన్ పాలన ప్రారంభమై, ఆ తర్వాత అమెరికన్లకూ, ఫిలిప్పైన్స్ విప్లవకారులకు పోరాటం మొదలైన కాలమన్నమాట.

**కథా స్థలం బాలెర్ చర్చి:**

ఫిలిప్పైన్స్ దీవుల్లో అతిపెద్దది లుజాన్ దీవి. రాజధాని మనిలా కూడా ఈ దీవిలోనే వుంది. ఈ దీవికి తూర్పున పసిఫిక్ తీరాన బాలెర్ అనే గ్రామముంది. ఇప్పుడైతే అదో టూరిస్టు కేంద్రం. అక్కడికి వెళ్ళే పర్యాటకులు జలపాతాలూ, ప్రకృతి దృశ్యాలతో పాటు అక్కడి కాథలిక్ చర్చిని కూడా తప్పకుండా సందర్శిస్తారు. ఆ చర్చి పేరు సాన్ లూయిస్ ఒబిస్పో డీ తొలోసా చర్చి. సూక్ష్మంగా బాలెర్ కాథెలిక్ చర్చి. 1611లో నిర్మితమైన ఈ చర్చిలోనే మనం చెప్పుకుంటున్న సినిమా కథ నడుస్తుంది. సినిమా పేరు '1898, అవర్ లాస్ట్ మెన్ ఇన్ ఫిలిప్పైన్స్'.

అంటే '1898లో ఫిలిప్పైన్స్‌లో మిగిలిన మన చివరి వీరులు (సైనికులు)' అని అర్థం.

1896లో ఫిలిప్పైన్స్ విప్లవం మొదల్కైందని ముందే చెప్పుకున్నాం. బాలెర్ భౌగోళిక స్థితి చూస్తే ఒక వైపు దుర్గమమైన సియార్రా మాద్రే పర్వత శ్రేణులు. మరో వైపు పసిఫిక్ సముద్ర తీరం. అక్కడికి చేరడానికి సముద్రమార్గమే సులువైనది. విప్లవకారులకు రహస్య ఆయుధాలు అందుతున్నది ఈ మార్గం గుండానే. అందుకే ఆయుధాల సప్లైని అడ్డుకోడానికి బాలెర్ గ్రామంలో 50 మంది స్పానిష్ సైనికుల దళం బసచేసింది. కటిపునన్ (కెకెకె) పార్టీ తరుపున పోరాడుతున్న తగలోగ్ తెగ విప్లవకారులు 1897 అక్టోబరు 4 న నిద్రిస్తున్న సైనికుల మీద రాత్రి పూట మెరుపు దాడి చేసి 37 మందిని చంపేశారు. ఈ సంఘటనతో మొదలౌతుంది ఈ సినిమా.

బాలెర్ గ్రామాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నది స్పానిష్ పాలకుల ఆలోచన. అందుకని మూడు నెలల తర్వాత రాజధాని మనీలా నుండి మరో స్పానిష్ బెటాలియన్ బాలెర్ గ్రామానికి బయల్దేరుతుంది. కెప్టెన్ మోరెనాస్, లెఫ్టినెంట్ మార్టిన్ సెరెజో నేతృత్వంలో ఆ దళం బాలెర్ సముద్ర తీరం చేరుతుంది. విప్లవకారులు వెళ్లిపోయారనీ, అక్కడ మిగిలిన వారు హానిచేయని సాధారణ జనాలనీ బాలెర్ చర్చి ఫాదర్ బ్రదర్ కార్మెలో వారికి చెబుతాడు. అయినా అప్రమత్తంగానే ఆ గ్రామానికి చేరుకుంటారు ఆ దళ సైనికులు. గత మారణకాండ తర్వాత ప్రాణాలతో మిగిలిన సర్జెంట్ కోస్టా కొత్త దళానికి స్వాగతం చెబుతాడు. తెరెసా అనే స్థానిక యువతి వారికి ఎదురుపడుతుంది. తనకు స్పానిష్ సామ్రాజ్యంతో తగాదా లేదనీ, తనను పూర్తిగా నమ్మవచ్చనీ ఆమె ఆ దళానికి చెబుతుంది. కానీ ఆమె విప్లవకారుల ఏజెంట్ కావచ్చనీ, ఆమెను చంపేయడం మంచిదనీ దళంలోని ఒక వ్యక్తి సూచిస్తే వద్దని వారిస్తాడు లెఫ్టినెంట్ సెరెజో.

కొత్తగా వచ్చిన బెటాలియన్‌లో చాలా మంది అనుభవం లేని వాళ్ళే. తేమతో కూడిన వేడ్కెన వాతావరణం, సముద్ర తుఫాన్లూ, ఒక వైపు గెరిల్లాలూ, మరో వైపు క్రూర జంతువులూ – వీటన్నింటితో అప్రమత్తంగా వుండాలని హెచ్చరిస్తాడు కెప్టెన్. అక్కడికి వచ్చిన క్యాడెట్‌లలో కార్లోస్ అనే చిత్రకారుడున్నాడు. యుద్ధం తర్వాత లభించే ప్రశంసలూ, రికమండేషన్లతో పెద్ద ఆర్ట్ అకాడెమీలో చదువుకోవాలన్నది ఆ యువకుడి ఆశ.

**'బాలెర్ ముట్టడి':**

వచ్చిన వాళ్ళు ఉత్సాహంగా తమ పని ప్రారంభిస్తారు. అక్కడ ఎగురుతున్న విప్లవకారుల జెండాను తొలగించి తమ స్పెయిన్ జెండా ఎగరేస్తారు. కానీ వారి ఆనందం ఎంతో సేపువుండదు. గాయపడిన వార్తాహరుడొకడు వారికో దుర్వార్తను మోసుకొస్తాడు. 'అమెరికా స్పెయిన్‌పై యుద్ధం ప్రకటించింది. కావిట్‌లోని స్పానిష్ నౌకాదళాన్ని నాశనం చేసింది. మనిలా కూడా దిగ్బంధనంలో వుంది.' అని చెబుతాడు. ఇక మనిలా నుండి తమ దళానికి ఎటువంటి సహకారమూ అందదని అర్థమైపోతుంది కెప్టెన్‌కు. తమ స్థావరాన్ని తామే కాపాడుకోవాలి. తమ అవసరాలు తామే తీర్చుకోవాలి. అందుకని ఆ గ్రామంలో వున్న కాథలిక్ చర్చినే ఒక దుర్గంలా మార్చాలని చెబుతాడు కెప్టెన్. అక్కడున్న ఒకే ఒక ఇటుకల భవనం అదొక్కటే. మిగతావన్నీ కలపతో, వెదుర్లతో కట్టిన ఇళ్ళే. ఆహార పదార్థాలనూ, తుపాకి గుళ్ళను బేస్మెంట్‌లో భద్రపరుస్తారు. చర్చి చుట్టూ కందకం త్రవ్వుతారు. మట్టి నింపిన బస్తాలతో బుల్లెట్ షీల్డులు ఏర్పాటు చేసుకుంటారు. రాత్రి పూట కూడా ఒక సైనికుడు చర్చి శిఖరాగ్రాన పహారా కాస్తుంటాడు.

భయపడినంతా జరుగుతుంది. 1898 జూన్ 30న 800 మంది విప్లవకారులు ఆ చర్చిపై దాడిచేస్తారు. స్పానిష్ సైనికులు కూడా తుపాకులు పేల్చుతూ తమ దుర్గాన్ని కాపాడుకుంటారు. విప్లవకారులు వెనక్కి తగ్గినా, ఆ ప్రాంతాన్ని చుట్టుముడతారు. రాత్రి జరిగిన కాల్పుల్లో ఇరుపక్షాల వారూ చనిపోయారు. మరణించిన వారిని ఖననం చేసుకోడానికి ఒక రోజు కాల్పుల విరమణ అవసరమని విన్నవిస్తాడు స్పానిష్ కెప్టెన్ విప్లవకారుల నాయకుడు లూనాతో. సంధి ఒప్పంద కాలంలో ఇరువర్గాల వారూ చనిపోయిన తమ వారిని పాతిపెడతారు. స్పానిష్ సైనికులతో పాటు చర్చి ఫాదర్ కూడా చర్చిలో చిక్కుకుని వున్నాడు. స్పానిష్ దళాన్ని లొంగిపొమ్మంటూ విప్లవకారులు చీటీలు పంపిస్తారు, హెచ్చరికలు చేస్తారు. కానీ తమ స్థావరాన్ని వీడే ప్రసక్తేలేదని చెబుతాడు తేల్చేస్తాడు కెప్టెన్. ప్రమాదకరమైన ఈ నిర్ణయం నచ్చని స్పెయిన్ సైనికుడొకడు తమ దళాన్ని వీడి ఫిలిప్పైన్స్ విప్లవకారుల్లో చేరిపోతాడు. తాము లొంగితే తమ స్పెయిన్ సామ్రాజ్యమే లొంగిపోయినట్టు భావిస్తున్నారు సైనికాధికారులు. కానీ వాస్తవానికి స్పెయిన్ అప్పటికే లొంగిపోయే స్థితిలో వుందని వారికి తెలీదు.

మూడు నెలల కాలం అలానే గడుస్తుంది. ఆహార పదార్థాలు కలుషితం కావడంతో అక్టోబరు నాటికి చాలా మంది సైనికులు

బెరిబెరీ వ్యాధి బారిన పడ్డారు. యుద్ధం అవసరం లేదని అవతలి పక్షానికి చేరిన స్పెయిన్ సైనికుడు అరిచి గీపెడుతున్నా, అధికారులెవరూ పట్టించుకునే మూడ్‌లో లేరు. కెప్టెన్ మోరెనాస్ కూడా బెరిబెరీ వ్యాధికి బల్కెపోతాడు. ఇక కఠినాత్ముడైన లెఫ్టినెంట్ మార్టిన్ సెరెజో ఆ దళానికి కెప్టెన్ ఔతాడు. విప్లవకారులు తెరెసా ద్వారా మరోసారి మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తారు. సైనికులు తిండిలేక కష్టాల్లో వున్నారని గ్రహిస్తూ వారికి ఫలహారాలూ, వాటితో పాటు స్పెయిన్ ఓడిపోతోందని చెప్పే వార్తాపత్రికలూ పంపిస్తారు. కానీ ఇవన్నీ తప్పుడు వార్తలనీ, తమ మనోబలాన్ని దెబ్బతీయడానికి వేస్తున్న ఎత్తుగడలనీ కొట్టిపారేస్తాడు సెరెజో. అతడికి ఈ విషయంలో సెర్జెంట్ కోస్టాతో గొడవ కూడా జరుగుతుంది. కానీ దళ నాయకుడి మాట మన్నించక తప్పదు.

కొన్ని నెలలపాటు ఈ పరిస్థితే కొనసాగుతుంది. నవంబరు ఆఖరు సరికి 15 మంది సైనికులు చనిపోయారు. మిగిలిన వారిలో చాలా మందికి పోరాడే సత్తువ లేదు. ఆహార నిల్వలు అడుగంటిపోతున్నాయి. ఈలోగా డిసెంబరు 10న పారిస్ సంధితో స్పెయిన్ పూర్తిగా లొంగిపోయింది. ఆ సంగతి బాలెర్ దళానికి తెలిసే దారిలేదు. ఎవరు వార్త తెచ్చినా నమ్మే మనస్తత్వంలో లేడు కొత్త కెప్టెన్. ఈసారి చర్చి ఫాదర్ కూడా బెరిబెరీ రోగానికి బలయ్యాడు. ఖననాన్ని పర్యవేక్షించే ఫాదర్నే ఇప్పుడు పూడ్చిపెట్టారు. ఖననాలన్నీ ఇప్పుడు చర్చిలోపలి గదుల్లో జరుగుతున్నాయి.

తమ వాళ్ళు ఒక్కరొక్కరూ చనిపోతున్నప్పటికీ ఓటమిని అంగీకరించలేని ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నాడు కెప్టెన్ సెరెజో. తమతో ఎంతో సానుభూతితో వ్యవహరించిన తెరెసానే దూరం నుండి కాల్చేస్తాడు. ఇక విప్లవకారులు ఫిరంగులతో చర్చి మీద దాడి చేస్తారు. చర్చి భవనానికి చాలా నష్టం జరుగుతుంది. విప్లవకారుల గైరుహాజరును పసిగట్టిన స్పానిష్ సైనికులు ఓ రాత్రి గ్రామం మీద దొంగదాడి చేస్తారు. ఫిరంగులను ధ్వంసం చేయడం, ఆహారం దొంగిలించడం వరకూ పర్వాలేదనుకోగలం. కానీ విప్లవకారుల ఇళ్ళకు నిప్పెట్టేయడంతో పరిస్థితి విషమిస్తుంది. సైనికులు మరింత నిర్బంధాన్ని అనుభవించాల్సిన స్థితి వస్తుంది. ఆహారం దొరికే మార్గాలు మూసుకుపోయాయి. ఆకలిని తట్టుకోలేక కుక్కల్నీ, పిల్లుల్నీ, పాముల్నీ తింటారు. పది నెలలు దాటినా మనిలా నుండి తమ వారి నుండి ఎటువంటి సహకారమూ, సమాచారమూ అందడం లేదు. చివరికి సాహసానికి తెగిస్తాడు కార్లోస్. దుర్గమ అడవి మార్గం గుండా మనిలా చేరి అసలు సమాచారం సేకరించి వస్తానని బయల్దేరుతాడు. కానీ కొంత దూరం వెళ్ళాక విప్లవకారులకు పట్టుబడతాడు. 'మీ స్పెయిన్ వాళ్ళు ఫిలిప్పైన్స్‌ను 20 మిలియన్ల డాలర్లకు అమెరికాకు అమ్మేశారు. ఇప్పుడు మాకు అమెరికాతో యుద్ధం నడుస్తోంది. మీతో మాకు తగాదా లేదని మీ నాయకుడికి అర్థమయ్యేలా చెప్పు' అని విప్లవ నాయకుడు లూనా చెబుతాడు. లూనా పంపిన సమాచారం కనుక దాన్ని నమ్మనంటాడు కెప్టెన్ సెరోజో. సెరోజోకు పిచ్చి ముదిరిందనిపిస్తుంది కార్లోస్‌కు. ఆ రాత్రి అతడితో పాటు పారిపోబోయిన ఇద్దర్ని బంధించి చంపేసి, చిత్రకారుడైన కార్లోస్ కుడి చేయి నరికించేస్తాడు సెరోజో. మూడున్నర దశాబ్దాల వలసపాలనకు ప్రతినిధిలా, ఓటమిని భరించలేని ఉన్మాదిలా ప్రవర్తిస్తాడు సెరెజో.

కానీ విప్లవకారులు పంపిన వార్తాపత్రికలో సైనిక ట్రాన్స్‌ఫర్లకు సంబంధించిన ఒక వార్త కన్పించడంతో సెరెజో నిజం గ్రహిస్తాడు. స్పానిష్ సైన్యంలో సెరెజోకు ఫ్రాన్సిస్కో డియాజ్ అనే స్నేహితుడుండేవాడు. ఏనాడైనా అవకాశం దొరికితే తను మాలాగాకు పోస్టింగ్ సంపాదిస్తాను అని అతడు తనతో చెప్పేవాడు. ఫ్రాన్సిస్కో డియాజ్‌కు మాలాగా పోస్టింగ్ అని పేపర్లో వుంది. దాంతో ఈ పేపర్ భూటకం కాదనీ, స్పెయిన్ ఓటమి నిజమేననీ నమ్ముతాడు సెరెజో.

1889 జూన్ 2న, తాము లొంగుబాటుకు సిద్ధమేనని చర్చి టవర్‌పై తెల్ల జెండా ఎగరేస్తాడు కార్లోస్. సరెండరయిన స్పానిష్ సైనికుల పట్ల చాలా ఉదారంగా వ్యవహరిస్తారు ఫిలిప్పైన్స్ విప్లవకారులు. వారిని ఖైదీలుగా బంధించకుండా 'గార్డ్ ఆఫ్ ఆనర్' ఇస్తూ సాగనంపారు. చింతచచ్చినా పులుపు చావలేదన్నట్టు (తమ దురాక్రమణ సాగుతూ) 'ఇప్పటికి నాలుగు శతాబ్దాలయింది లెఫ్టినెంట్' అనే బ్యానర్‌తో అక్కడ్నుంచి ఉపక్రమిస్తారు స్పానిష్ సైనికులు. తీవ్ర అసంతృప్తితో తన సృజన అయిన తన పెన్సిల్ డ్రాయింగ్ బుక్కును పారవేస్తాడు కార్లోస్.

**మరపురాని చారిత్రక ఘట్టం:**

బాలెర్ ముట్టడి 1888 జూలై 1 నుండి 1889 జూన్ 2 వరకు 337 రోజుల పాటు కొనసాగింది, 17 మంది స్పానిష్ సైనికులూ, 700 మందికి పైగా ఫిలిప్పైన్స్ వారూ మరణించారు. దేశం మొత్తం మీద స్పానిష్ సామ్రాజ్యం ఓడిపోయినా ఒక మారుమూల ప్రాంతంలో స్పానిష్ శాసనాన్ని నిలిపివుంచడానికీ, కనీసం లొంగుబాటును వ్యతిరేకిస్తూ కొంతమంది స్పానిష్ సైనికులు చూపిన మొండిపట్టుకూ దర్పణం పడుతుంది ఈ చారిత్రక సంఘటన. బాలెర్

నుండి తిరిగి వెళ్ళిన సెరెజో తదితరులను బార్సిలోనాలో హీరోల్లా సన్మానించారు. 'మీరు మీ సామ్రాజ్యం కోసం పోరాడుతున్నారు. మేము మా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నాం.' అని సినిమా ఆరంభంలోనే ఒక ఫిపిప్పైన్స్ విప్లవకారుడు అంటాడు. ఆ విధంగా ఒకే సంఘటనకు రెండు పరస్పర విరుద్ధ పార్శ్వాలు వుంటాయి. స్పెయిన్ వైపు నుండి చూస్తే ఆఖరు క్షణం వరకూ స్పానిష్ జెండాను రెపరెపలాడిరచిన దుర్గం బాలెర్ చర్చి. కానీ ఫిలిప్పైన్స్ వైపు నుండి చూస్తే స్పానిష్ శాసనానికి చరమగీతం పాడిన చర్చి ఇది. ఇప్పుడు సరికొత్తగా నవీకరణం చేసిన ఈ చర్చిని చూస్తే, ముఖ ద్వారం నుండి రహదారి వైపుగా కదిలి వెళు _న్న పాదముద్రలు కన్పిస్తాయి. అవి స్పెయిన్ వలసవాదపు తుది చరణాలన్నమాట! సినిమా ఆద్యంతం చాలా ఉత్కంఠగా సాగే మనుగడ పోరాట గాథ ఈ సినిమా. ఫిలిప్పైన్స్ అటవీ ప్రాంతాల్నీ, జలపాతాల్నీ డ్రోన్ షాట్లలో చాలా అందంగా చిత్రీకరించాడు సినెమాటోగ్రాఫర్ అలెక్స్ కాటలాన్. కార్లోస్‌గా ఆల్వారో సెర్వాంటెస్, సెరెజోగా లూయిన్ తోరాన్ చాలా అద్భుతంగా నటించారు. ఎన్నో ప్రశంసలకూ, ఫిలిప్పైన్స్ కోణాన్నీ, వారి మహిళలనూ సరిగా చూపలేదన్న కొన్ని విమర్శలకూ కారణమైన ఈ సినిమాకు దర్శకుడు సాల్వదోర్ కాల్వో. ఈ సంఘటనపై గతంలో 'లాస్ట్ స్టాండ్ ఇన్ ది ఫిలిప్పైన్స్ (1945) అనే స్పానిష్ సినిమా వచ్చింది కానీ అదిప్పుడు అందుబాటులో లేదు. 'బాలెర్ ముట్టడి' గురించీ, స్పెయిన్ – అమెరికా యుద్ధం గురించీ, ఫిలిప్పైన్స్ విప్లవం గురించీ ఆసక్తికర విషయాలు తెలుసుకోవాలంటే గూగుల్ చేసి చూడవచ్చు.



# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ

**కర్నూలు జిల్లా కలెక్టర్‌కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి**

కర్నూలు జిల్లాలో ఉండే కార్పొరేట్ ప్రవేటు పాఠశాలలో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీని అందించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.గోరంట్లప్ప, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు హుసేన్, జిల్లా కన్వీనర్ నాగేంద్ర నగర కార్యదర్శి శివకుమార్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు సోమవారం వినతిని అందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టంలో చాలా జిల్లాలో జిల్లా కలెక్టర్ల ఆదేశానుసారం 50 శాతం రాయితీ అందిస్తున్నారని కర్నూలు జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు అందించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ )ఆధ్వర్యంలో ఆయా జిల్లా కలెక్టర్లను కలిసి వినతిని అందిస్తున్నామన్నారు.దాదాపు అన్ని జిల్లాలో 50 శాతం రాయితీ అందించేలా కలెక్టర్లు డిఇఓలకు అదేశాలు ఇచ్చారన్నారు. పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, చిత్తూరు, కాకినాడ, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే 50 శాతం ఫీజు రాయితీ అందిస్తూ ఆదేశించారన్నారు.అందులో భాగంగా కర్నూలు జిల్లాలో ఉండే వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ అందించేలా తమరు చర్యలు తీసుకోవాలని విద్య శాఖ అధికారులకు ఆదేశించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ తరఫున విజ్ఞప్తి చేశామన్నారు. కలెక్టర్ స్పందిస్తూ తగినచర్యలు తీసుకునేలా సమాచార శాఖ డి.డి.జయమ్మకు రెఫర్ చేస్తూ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సునీల్ కుమార్, నాయకులు బ్రహ్మయ్య, శివ శంకర్, ఎర్రమల,దామోదర్,సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏ పి డబ్ల్యూ జే ఎఫ్ ఆవిర్భావ దినోత్సవంను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీఎస్పీ యం. ఉపేంద్ర బాబు, పట్టణ సిఐ సుదర్శన్ రెడ్డి , సూపర్ డెంట్ సుధ,అలాగే యాపిల్ ల్యాబ్ అధినేత బీరప్పాలు పాల్గొన్నారు.ముందుగా విలేకరులు నిర్వహించిన కేక్ కట్టింగ్, అలాగే యూనియన్ తరుపున పేదల కోసం అందుబాటులో ఉండే విధంగా రెండు ఉచిత అంబులెన్స్ సర్వీసు లను అతిధులు చేతుల మీదుగా ప్రారంభించారు.కార్యక్రమంలో డీఎస్పీ యం.ఉపేంద్ర బాబు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు వారధులుగా ఉండే జర్నలిస్టులు వారి సమస్యలు తీర్చుకోడానికి

ఏర్పరచుకున్న ఫెడరేషన్ 17వ ఆవిర్భావ దినోత్సవం ప్రభుత్వ వైద్య శాలలో జరుపుకోవడం అలాగే మధ్యతరగతి ప్రజలకోసం రెండు ఉచిత అంబులెన్స్ సర్వీసును విలేకరులు నిర్వహించడం ఎంతో శుభపరినామం అని సమాజంలో విలేకరుల బాధ్యత ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం వైద్యశాలలో వైద్యులు విలేకరులు కలిసి బాలింతలు రోగులకు బ్రెడ్డు పలహారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ వైద్య శాల సూపరిండెంట్ సుధ యాపిల్ ల్యాబ్ అధినేత బీరప్పా, ఆర్థోపెటిక్ డాక్టర్ మల్లి కార్జున, ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులు దేవేంద్ర మూర్తి యూనియన్ తాలూకా అధ్యక్షుడు ఎస్ కే షబ్బీర్, వీరేశ్ గఫార్, చారి విశాలాంధ్ర అబ్దుల్ హాక్ ఈరన్నా ఖాదర్ బేగ్, అంబులెన్స్ డ్రైవర్లు గౌస్ సుహెల్, ఖాతాల్ ,నాయుడు షేక్ షా తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో



**ఎపిడబ్ల్యుజెఎఫ్ 17వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలూరు తాలూకా కమిటీ నాయకులు క్రిష్ణ, గోవిందు రాజులు, యూసుఫ్, రవి, నాగరాజు అద్వార్యంలో చిప్పగిరి ఎంపిపి కార్యాలయంలో వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.మండల కార్యాలయం అధికారులు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, అఖిలపక్ష రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.**



# అభివృద్ధి దిశగా ఏపిడబ్ల్యుజెఎఫ్

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) 17వ వార్షికోత్సవం నవంబరు 5వ తేదీ కర్నూలులో ఘనంగా నిర్వహించారు. సమాచార శాఖ కార్యాలయ ఆవరణంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ వార్షికోత్సవ కేక్‌ను కట్టింగ్ చేశారు. ఈ సందర్భంగా సమాచార శాఖ డి.డి మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలిచి నిరంతరం వారి హక్కుల కోసం పోరాడుతున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ మరింత అబివృద్ధి చెందాలని ప్రతి జర్నలిస్టుకు ఏపీడబ్ల్యూజేఎఫ్ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ సర్వజనవైద్యశాలలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా క్యాజువాల్టి,గైనకాలజీ విభాగాల్లో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జర్నలిస్టులు సేవ కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఇలాంటి వేడుకలు మరెన్నో నిర్వహించాలన్నారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.మద్దిలేటి, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డి.హుస్సేన్,ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర అధ్యక్షుడు శివకుమార్ సీనియర్ నాయకులు చిన్న రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 5 న ఏపీడబ్ల్యూజేఎఫ్

## ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ వార్షికోత్సవం .

వ్యవస్థాపక దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా వార్షికోత్సవం వేడుకలు నిర్వహించమన్నారు. నిరంతరం జర్నలిస్టుల పక్షాన నిలిచి అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో జర్నలిస్టుల అభ్యున్నతికి మరింత బాసటగా నిలిస్తూ జర్నలిస్టుల అభ్యున్నతికి పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ గుప్తా, పాణ్యం గౌరవాధ్యక్షులు గోపాల్ కార్యదర్శి సుజాత, నాయకులు మెట్రో మధు, నగర నాయకులు బ్రహ్మయ్య, వెంకటేష్, ఎర్రమల, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, సుందర్ రాజు, నర్సిరెడ్డి,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్టు చింతా ప్రభాకరరావు మృతి



సీనియర్ జర్నలిస్టు, విధివిలాసం మాసపత్రిక సంపాదకులు చింతా ప్రభాకరరావు విశాఖపట్నంలో మృతి చెందారు. ఆయన మరణం పట్ల ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పోతు మహంతి నారాయణ్‌లు ఆసుపత్రిలో చింతాప్రభాకరరావు భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ప్రభాకరరావు ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు. ఫెడరేషన్ చేపట్టే కార్యక్రమాలన్నింటిలో ఆయన చురుకుగా పాల్గొనేవారు. చింతా ప్రభాకర్ మృతి పట్ల ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, స్మాల్ రెండు మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు సంతాపం తెలియజేశాయి.



## విలేకరి రాజు అకాల మృతి

ఏలూరు జిల్లా రామచంద్రపురం మండల విలేకరిగా పనిచేస్తున్న ఎస్.ఎన్.రాజు అక్టోబరు 13వ తేదీ ఆకస్మికంగా మరణించారు. అందరితో స్నేహపూర్వకంగా వ్యవహరించే రాజు మృతి పట్ల స్థానిక విలేకరులతో పాటు వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలియజేశారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏలూరు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జబీర్, హరీష్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## సీనియర్ జర్నలిస్టు రాము మృతి



అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలో సీనియర్ జర్నలిస్టుగా పనిచేసిన సిరిగిరి శెట్టి రాము (58) నవంబర్ 12వ తేదీ మరణించారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. గడిచిన 30 సంవత్సరాలుగా ఆయన ఆంధ్రజ్యోతి దినపత్రికలో బుచ్చయ్యపేట మండల విలేకరిగా పనిచేశారు. స్థానికంగా యూనియన్ కార్యకలాపాలలో చురుకైన పాత్ర పోషించారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు బి వెంకటేష్ ఈశ్వర్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

వర్కింగ్ జర్నలిస్ట్
సమాచార స్రవంతి




# యుపిలో జర్నలిస్టులపై దారుణాలు

## వారం రోజుల్లోనే ఒకరి హత్య, మరో ఇద్దరిపై హింసాత్మక దాడి

ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయి. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. దీంతో యుపిలో పత్రికా స్వేచ్ఛపై మీడియా సంస్థలు, జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబరు 30వ తేదీ అర్ధరాత్రి ఫతేపూర్ జిల్లాలో ఒక జర్నలిస్టు హత్యకు గురయ్యాడు. అక్టోబరు 27న హమీర్‌పూర్ జిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టులను అక్కడి పంచాయితీ చైర్మన్, ఆయన అనుచరగణం బట్టలూడదీసి, బాదారు. జర్నలిస్టు దిలీప్ సైని హత్యకు ఆస్తి తగాదాలే కారణమని పోలీసులు కేసును తప్పుదారి పట్టించే యత్నం చేశారు. సరిళా నగర్ పంచాయితీ చైర్మన్ పవన్ అనురాగి, ఆయన అనుచరులు తమపై హింసాత్మక దాడులకు పాల్పడ్డారని హమీర్‌పూర్‌కి చెందిన ఇద్దరు జర్నలిస్టులు అమిత్ ద్వివేది, శైలేంద్ర కుమార్ మిశ్రా పేర్కొన్నారు. అనురాగి మనుషులు లైట్లు ఆర్పేసి చీకట్లో తమను

### పత్రికా స్వేచ్ఛను కాపాడండి : మీడియా సంస్థలు, ప్రతినిధుల డిమాండ్

చావబాదారని, తుపాకీతో బెదిరించి బట్టలూడదీయించారని వారు వాపోయారు.. అవమానకరమైన ఆ సంఘటనలను వీడియో తీశారని, పైగా మూత్రం తాగాలంటూ తమపై ఒత్తిడి తెచ్చారని చెప్పారు. తమ ఫోన్లను లాక్కున్నారని, తమను బందీలుగా వుంచారని జరియా పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యతీసుకోవాల్సిన పోలీసులు బాధితులనే దోషులుగా చిత్రీకరించేందుకు యత్నించారు. ఆ ఇద్దరు జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించారు. ఈ దాడులను యుపి అక్రిడిటేటెడ్ కరస్పాండెంట్స్ కమిటీ (యుపిఎసిసి) ఖండించింది. ఇందుకు బాధ్యులైనవారిపై తక్షణమే చర్య తీసుకోవాలని కమిటీ అధ్యక్షుడు హేమంత్ తివారీ విజ్ఞప్తి చేశారు.

సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి,

# మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం

అవ్వాతాతలకు పింఛన్
**రూ.4000 అయ్యింది**
దివ్యాంగులకు
**రూ.6000 ఇస్తున్నారు**



అమ్మలాగా లక్షల మందికి
**ఆకలి తీరుస్తున్న**
**అన్న క్యాంటీన్**



నిరుద్యోగ యువత భవిష్యత్తుపై
**వెలుగు సంతకం**
**మెగా డీఎస్సీ**




కష్టాల్లో ఆపద్బంధువులా తోడు నిలిచాడు
**వరదపై విజయం**
**సాధించేలా చేసాడు**



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో
**ప్రజల ఆస్తుల**
**భద్రతకు భరోసా**



రైతుబిడ్డకే తెలుసు రైతు కష్టం
**రూ.1674 కోట్ల**
**ధాన్యం కొనుగోలు**
**బకాయిల చెల్లింపు**



# ఇది మంచి ప్రభుత్వం

ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా
కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబుగారు హామీ ఇస్తున్నారు

జారీ చేసినవారు: డైరెక్టర్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.